# పూజ్యగురుదేవులు శ్రీ అమ్ముల సాంబశివరావుగారు, శ్రీ షిరిడి సాయి (బాబా) సేవాశ్రమముల ద్వారా చేపట్టిన శ్రీ షిరిడిసాయిబాబా వారి ఆధ్యాత్మిక మరియు సామాజిక కార్యక్రమముల వివరములు

## "సబ్‌కా మాలిక్ ఏక్ - అందరి దైవం ఒక్కడే"

... అంటూ కుల మత భేదాలు లేని సర్వమానవ సమానత్వాన్ని బోధించిన **భగవాన్ శ్రీ షిరిడి సాయిబాబా** వారి తత్త్వమే నేడు ప్రజలలో సమభావాన్ని పెంపొందింపచేసి శాంతిని నెలకొల్పగలదు అని భావించిన **పూజ్య గురుదేవులు శ్రీ అమ్ముల సాంబశివరావు గారు** సాయితత్వ ప్రచారార్థమై **శ్రీ షిరిడి సాయి (బాబా) సేవాశ్రమము** అను సంస్థను స్థాపించటం జరిగినది. దేశవ్యాప్తంగా 400 రిజిష్టర్డ్ ట్రస్ట్‌లు మరియు అనేక వందల గ్రామ/పట్టణశాఖలతో గురుదేవుల ఆధ్వర్యంలో ఈ సంస్థ విస్తృతంగా షిరిడి సాయితత్వాన్ని ప్రచారం చేస్తున్నది.

- వివిధ ప్రదేశములలో **ఆశ్రమముల స్థాపన** ద్వారా ఆయా ప్రాంతములలో శ్రీ షిరిడి సాయితత్వ ప్రచారాన్ని నిర్వహించుట.
- వివిధ వయస్సులవారికి **ఆధ్యాత్మిక శిక్షణా తరగతులు నిర్వహించుట.** ఈ శిక్షణా తరగతులలో భౌతిక, ఆధ్యాత్మిక జీవితాలను సమన్వయ పరచుకొంటూ, వ్యక్తిగత శాంతి-కుటుంబిక శాంతి - తద్వారా సామాజిక శాంతిని సాధించుటకు అవసరమైన విషయములు తెలియచేసెదరు.
- కలియుగములో నామస్మరణ మోక్షదాయకం అన్న శాస్త్ర వచనానుసారము గురుదేవులచే నిర్వహించబడుచున్న **"శ్రీసాయి" సాయికోటి నామలిఖిత మహాయజ్ఞము.**
- భక్తులు శ్రీసాయి నామములు లిఖించుటకు వీలుగా పుస్తకములు ముద్రించి ఉచితముగా పంపిణీ చేయుదురు. **శ్రీసాయినామములు** లిఖించబడిన పుస్తకములు తిరిగి సేకరించి సాయిబాబావారి మందిరములలో ప్రత్యేకముగా నిర్మించబడిన సాయికోటి స్థూపము నందు రెండుకోట్ల నామములు ఉంచి 'శ్రీసాయి' సాయికోటి నామలిఖిత మహాయజ్ఞము రెండురోజుల కార్యక్రమము జరుపుదురు. ఈ విధముగా ఇప్పటివరకు 2800 యజ్ఞములు దేశములోని వివిధ ప్రాంతములలో జరిగినవి.
- ఇప్పటివరకు 835 **శ్రీ షిరిడిసాయిబాబావారి విగ్రహ ప్రాణప్రతిష్ఠాపనా** కార్యక్రమములు దేశములోని వివిధ మందిరములలో జరిగినవి.
- సాయికోటి యజ్ఞములందు - శ్రీ షిరిడి సాయి(బాబా) సేవాశ్రమములందు **ఉచిత వివాహములు** జరుపుట. ఉచిత వివాహమునందు వధూవరులకు నూతన వస్త్రములు, వివాహ సామాగ్రి మంగళ సూత్రములు ఆశ్రమము వారే ఉచితముగా సమకూర్చెదరు. ఇప్పటివరకు సుమారుగా 1200 ఉచిత వివాహములు జరుపబడినవి.



బాధ్యతను మరచినవాడు
నిజమైన
బాబా భక్తుడు కాడు





" శ్రీ సాయి" నామస్మరణం సకల పాపహరణం! " శ్రీసాయి" నామలిఖితం మోక్షప్రదాయకం! "శ్రీసాయి" నామాన్నిస్మరించండి, తరించండి! "శ్రీసాయి" నామాన్ని లిఖించండి సుఖించండి!

- ☞ షిరిడి సాయికి జీవితాంతము అంకితమయ్యే **"సాయిసేవక్"** జీవిత కాలపు దీక్షల ద్వారా సాయి తత్వాన్ని - సర్వమానవ సమానత్వాన్ని - సర్వమత సామరస్యాన్ని నెలుకొల్పుటకై సాయిసేవక్‌లను తయారు చేయుట. ఇప్పటికి సుమారు **3935 మంది "సాయిసేవక్"లుగా** దీక్షను స్వీకరించి సాయిసేవ చేయుచున్నారు.
- ☞ వీరిలో ఒకరు **"సాయిపరిత్యాగిని"**, ఇద్దరు **"సాయిత్యాగినులు**, 14గురు **"సాయిమాతలు"**, 37మంది **"సాయి గురువులు"**, 8మంది**"స్పెషల్ సాయిసేవక్‌లు"** 90 మంది **"సాయి ఋత్విక్‌లు"**, 147 మంది **"సాయిపురోహిత్"**లుగా తీర్చిదిద్దబడి విస్తృతముగా షిరిడిసాయి తత్వమును దేశవ్యాప్తంగా ప్రచారం చేయుచున్నారు.
- ☞ సాయితత్వ ప్రచారములో భాగంగా **సాయిబాబావారి తత్వాన్ని తెలియజేసే పుస్తకములు**, సాయిభక్తి పాటల సిడిలు, MP3లు, వీడియో డి.వి.డి.లను తయారు చేయుంచుట.
- ☞ ప్రత్యేక సమయములలో **పేదలకు అన్నదానము, వస్త్రదానము, ఉచిత మందుల** పంపిణీ మొదలగు దీనజన సేవాకార్యక్రమములు నిర్వహించబడును.
- ☞ నాలుగువేదములలోగల వేద విషయములతో కూడిన **"చతుర్వేద యజ్ఞము"** కార్యక్రమము గురుదేవుల ఆధ్వర్యములో 7/3 రోజుల క్రొత్త కార్యక్రమములు గురుదేవుల ఆధ్వర్యములో మాత్రమే ఈ కార్యక్రమము ప్రస్తుతానికి మన ఆశ్రమములలో నిర్వహిస్తున్నారు. ఇప్పటికి 17 ఆశ్రమములలో మూడసార్లుగా **చతుర్వేద యజ్ఞములు** జరిగినవి.
- ☞ **"శ్రీ షిరిడి సాయినామ జ్ఞాన యాగము"** - ఒక సంవత్సరకాలము అఖండ సాయి నామ సంకీర్తన - సత్సంగము మొదలగు బాబావారి కార్యక్రమములు జరుగును. ఇప్పటి వరకు 2 సాయినామ జ్ఞాన యాగములు జరిగినవి.
- ☞ **"షిరిడి సాయి నామములతో సాయికోటి మహాస్థూప పవిత్రోత్సవము"** కార్యక్రమము 100 అడుగుల సాయికోటి మహాస్థూపములవద్ద ప్రస్తుతానికి మాత్రమే యిప్పటికి 15 ఆశ్రమములలో 82 యజ్ఞములు జరిగినవి.
- ☞ ప్రతి సంవత్సరము కుటుంబ సభ్యులందరు ఒకరికిఒకరు బాధ్యతోకూడిన బంధమును పెంపొందించుకొనేటట్లుగా కుటుంబమంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరము కార్తిక పూర్ణిమరోజున **"శ్రీ షిరిడి సాయి సహోదర యజ్ఞములను"** చేయించుట. యిప్పటికి సుమారుగా 600 యజ్ఞములు వివిధ ప్రాంతములలో జరిగినవి.
- ☞ షిరిడి సాయి తత్వమును సామాన్యజనులకు తెలిసేటట్లుగా గురువుగారు వ్రాసిన, తయారు చేసిన పుస్తకములపై **వివిధ పరీక్షలు** మన ఆశ్రమములో నిర్వహించుట
- ☞ సాయితత్వము ప్రచారములో భాగముగా వివిధ ప్రాంతములో 100 అడుగుల ఎత్తుగల **సాయికోటి మహాస్థూపములు** 17 నిర్మించబడినవి మరియు నిర్మాణములో 8 కలవు
- ☞ రేపూరు ఆశ్రమము కాకినాడవద్ద 116 అడుగుల ఎత్తుగల విరాట్ షిరిడి సాయిబాబావారి విగ్రహము నిర్మించబడినది.
- ☞ పై కార్యక్రమములన్నిటి ద్వారా ప్రజలలో భక్తి భావనను పెంపొందింప చేయుట. కుల, మత, జాతి, లింగ, భేదాలతో సతమతమవుతున్న సమాజంలో **"అందరూ ఒక్కటే - అందరి దైవం ఒక్కరే"** అన్న సాయితత్వాన్ని దేశ నలుమూలల విస్తృత ప్రచారం చేసి ప్రజలలో సోదర భావాన్ని, ఐక్యతను పెంపొందింపచేయుటయే **పూజ్యగురుదేవులు శ్రీ అమ్ముల సాంబశివరావుగారి** ముఖ్య ఉద్దేశ్యము.



**ఆత్మను గురించి**
**అధ్యయనం చేయడమే**
**ఆధ్యాత్మికము**



